రేపు భువనగిరిలో మెగా జాబ్ మేళా

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 4 : యాదాద్రి భువనగిరి జిల్లాలో శనివారం మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు హైదరాబాద్‌కు చెందిన సమర్థనం ట్రస్ట్ బాధ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. భువనగిరి శ్రీ సాయికృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో డాటా ఎంట్రి, బీపీవో, రిటైల్, హాస్పిటాలిటి, ఆటోమోటివ్, ఎలక్ట్రికల్, బ్యూటిషీయన్ రంగాల్లో ఉద్యోగ అవకాశాల కోసం ఈ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 18 నుంచి 35 ఏళ్ల లోపు అభ్యర్థులు హాజరుకావాలని సూచించారు. వివరాలకు 90000 49345, 70132 37740 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

ట్రిపుల్ ఐటీకి విద్యార్థుల ఎంపిక

దీపిక అనూష

దేవరుప్పుల, జూలై 4 : మండల వ్యాప్తంగా పలు ప్రభుత్వ పాఠశాలల నుంచి బాసర ట్రిపుల్ఐటీకి పలువురు విద్యార్థులు ఎంపికయ్యారు. మాధాపురం ఉన్నత పాఠశాల నుంచి గుర్రం దీపక్, పెద మడూరు పాఠశాల నుంచి గజ్జెల అనూష పదో తరగతి పరీక్షల్లో టాపర్‌గా నిలిచి, ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు హెచ్ఎంలు వీ రమేశ్, దండెబోయిన అశోక్ తెలిపారు.

రాంచంద్రానికి డాక్టరేట్

లింగాలఘనపురం, జూలై 4 : మండలంలోని కళ్లెం గ్రామానికి చెందిన ఏదునూరి రామచంద్రానికి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఆర్థికశాస్త్ర విభాగంలో డాక్టర్ రత్నకుమారి పర్యవేక్షణలో రామచంద్రం 'ఆదిలాబాద్ జిల్లాలో షెడ్యూల్ తెగల స్వయం ఉపాధి పథకాలు–సమస్యలు, సూచనలు' అంశంపై పరిశోధన పూర్తి చేశారు. రామచంద్రం ఆసిఫాబాద్ జూనియర్ కళాశాలలో జూనియర్ అధ్యాపకుడిగా చేరి 2016లో జనగామ డిగ్రీకళాశాల లెక్చరర్‌గా ఉద్యోగోన్నతి పొందారు. ఈ క్రమంలోనే 2017లో చేసిన ఈ పరిశోధనకు డాక్టరేట్ అందుకున్నారు.

'గ్రామాల్లో సోషల్ మీడియా పాత్ర కీలకం'

పాలకుర్తి, జూలై 4 : ప్రతి గ్రామంలో సోషల్ మీడియా కోఆర్డినేటర్లు కచ్చితంగా ఉండాలని గతంలో కంటే ఇక నుంచి చురుకైన పాత్ర వహించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, నియెజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో సోషల్ మీడియా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సోషల్ మీడియా కోఆర్డినేటర్ల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కార మార్గాలు సూచించారు. నాయకులకు సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు మధ్య అంతరం కలుగకుండా చూసే బాధ్యత తమదేనని భరోసా ఇచ్చారు.

చెట్ల కొమ్మల తొలగింపు

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 4 : వర్షాకాలం ఈదురు గాలులకు చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలకు తగిలి అంతరాయం కలుగకుండా ఉండేందుకు చెట్ల కొమ్మలను తొలగించినట్లు శివునిపల్లి లైన్‌మెన్ లకావత్ కాలురాం తెలిపారు. గురువారం డీఈ హుస్సేన్ నాయక్ ఆదేశాల మేరకు గ్రామంలో జూనియర్ లైన్‌మెన్లు వెంకటేశ్, రాములు, కట్టర్ రాజు, సురేశ్‌తో కలిసి కొమ్మలను తొలగించినట్లు పేర్కొన్నారు. గ్రామంలో విద్యుత్ వైర్లకు కొమ్మలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LOST DOCUMENT

★I, MOTHUKURI MAHENDER, S/O. LATE. M.LAXMAN RAO, R/o. H.No. 2-8-638/1/1, Bhavani Nagar, NGO's Colony, Hanumakonda Dist., Lost my **Original document bearing No. 12766/2007, Dt. 25-07-2007,** while copying in xerox at Subedari, Hanmakonda, and not traced out till today. If anybody found please cont. above address.
NTW-00

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325758

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565
MAHABUBABAD
9182777557

స్టేషన్‌ఘన్‌పూర్ : నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

పాలకుర్తి : మండల కేంద్రంలో నివాళులర్పిస్తున్న నాయకులు


జనగామ రూరల్ : పెంబర్తిలో నివాళులర్పిస్తున్న బాల్దె సిద్దిలింగం

దొడ్డి కొమురయ్యకు నివాళి

- జిల్లా వ్యాప్తంగా 78వ వర్ధంతి
- కలెక్టరేట్‌లో అధికారికంగా నిర్వహణ

కలెక్టరేట్‌లో దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ తదితరులు

జనగామ/జనగామ రూరల్, జూలై 4(నమస్తే తెలంగాణ) : తెలంగాణ రైతాంగ పోరాట వీరుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని జిల్లా వ్యాప్తంగా గురువారం నిర్వహించారు. బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో అధికారికంగా నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించిన దొడ్డి కొమురయ్య జీవిత చరిత్ర నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. జనగామ ప్రాంతానికి చెందిన ఒక సాధారణ కుటుంబంలో పుట్టిన దొడ్డి కొమురయ్య చేసిన త్యాగాలు, పోరాటాలను ప్రభుత్వం గుర్తించి అధికారికంగా ఆయన వర్ధంతి కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రవీందర్, జిల్లా అధికారులు, కురుమ సంఘం జిల్లా నాయకులు ఆలేటి సిద్ధిరాములు, నోముల సోమయ్య, బోరెల్లి సిద్ధులు, మోటె భిక్షపతి, కేమిడి ఉపేందర్ పాల్గొన్నారు. కాగా, జనగామ మండలంలోని పలు గ్రామాల్లో దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. పెంబర్తిలో జరిగిన కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బాల్దె సిద్దిలింగం పాల్గొని నివాళులర్పించారు. మండల కురుమ సంఘం అధ్యక్షుడు బండ రవి, నాయకులు బాల్దె కిషన్, బెల్లపురి సిద్దులు, బండ యాదగిరి, పుప్పాల మల్లయ్య, బీదని బాల్ నర్సయ్య , నర్సయ్య, శివ, మహేస్, భరత్, శ్రీశైలం, మధు, భాస్కర్, మల్లేశం, శ్రీను పాల్గొన్నారు.

కడవెండిలో..

దేవరుప్పుల : కడవెండిలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన పోరాటాన్ని స్మరించుకున్నారు. సీపీఐ, సీపీఎం, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా మాస్‌లైన్, కాంగ్రెస్, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వేర్వేరుగా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రముఖ విశ్లేషకుడు పాశం యాదగిరి, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా నాయకుడు నర్సయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గడ్డం సదానందం, సూరి, శివశంకర్, పాణి, మోహన్, సీపీఎం మండల కార్యదర్శి సింగారపు రమేశ్, జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, ఇర్రి అహల్య, బూడిది గోపి, సుంచు విజయేందర్, జోగు ప్రకాశ్, సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పోతులూరి సుగునమ్మ, బీకేఎంయూ జిల్లా అధ్యక్షుడు జనార్దన్, బిళ్ల తిరుపతిరెడ్డి, జీడి ఎల్లయ్య, ఆదిసాయన్న, సొప్పరి సోమయ్య, బెజగం ఎల్లయ్య, సోమనారాయణ, యూసీసీఆర్ఐ బాధ్యులు గడ్డం సదానందం, అశోక్ పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో..

స్టేషన్ ఘన్‌పూర్/పాలకుర్తి : సీపీఎం ఆధ్వర్యంలో స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి మునిగల రమేశ్, నాయకులు గట్ల మల్లారెడ్డి, చిలుముల్ల భాస్కర్, దైద రాములమ్మ, మంద మహేందర్, వంగపండ్ల సోమయ్య, లింగనబోయిన కుమారస్వామి, వెన్నకూస యాదగిరి, మర్రి రాజు పాల్గొన్నారు. అలాగే, పాలకుర్తిలోని చాకలి ఐలమ్మ సార్మక భవనంలో జరిగిన కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, నాయకులు అశోక్‌బాబు, సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, లక్ష్మణ్, ఉపేందర్ పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో..

బచ్చన్నపేట : సీపీఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు వడ్డిపల్లి మల్లారెడ్డి, సుద్దాల యాదగిరి, దండగుల ఐల్లయ్య, బంగారు చంద్రయ్య, బాల స్వామి, రాపల్లి సత్తయ్య, బోయిని శేఖర్, ఉమ్మెతల వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : మండల కేంద్రంలోని దొడ్డి కొమురయ్య విగ్రహానికి కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ సేవెల్లి సంపత్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చూపిన బాటలో యువత పయనించాలన్నారు. నాయకులు బండ చంద్రమౌళి, వట్టిపెల్లి సంపత్, చౌదరపెల్లి శేఖర్, చౌదరపెల్లి విజయ భాస్కర్, సానికె మధు, మోటె వీరస్వామి, నోముల వీరస్వామి, కడకంచి రమేశ్, వీరసాయిమల్లేశ్, సేవెల్లి మధు, శివలింగం పాల్గొన్నారు.

దేవరుప్పుల : కడవెండిలో నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

లింగాలఘనపురం : విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

బచ్చన్నపేట : చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు

జనగామ, జూలై 4(నమస్తే తెలంగాణ) : జనగామ జిల్లా స్థాయి 8, 10, 12 ఏండ్ల బాలబాలికల అథ్లెటిక్స్ ఎంపికలు గురువారం ధర్మకంచ మినీ స్టేడియంలో జరిగాయి. వివిధ మండలాల నుంచి దాదాపు 200 మంది బాల, బాలికలు అథ్లెటిక్స్ క్రీడాంశాల్లో పాల్గొనగా, జిల్లా యువజన, క్రీడాశాఖాధికారి వెంకటరెడ్డి పాల్గొని జెండా ఊపి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల కోసం రోజూ తప్పకుండా కొంత సమయం కేటాయించాలని సూచించారు. పోటీల్లో ఎంపికైన ఐదుగురు బాల, బాలికలు ఈ నెల 7న గచ్చిబౌలిలో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి మనోజ్ కుమార్, జిల్లా అసోసియేషన్ కోశాధికారి ఆవుల అశోక్, రంజిత్, పీఈటీలు దిలీప్, నీలా, వేణు పాల్గొన్నారు.

తమ్మడపల్లి(ఐ) స్కూల్ విద్యార్థి ఎంపిక

రాయల్ భీమ్

జఫర్‌గఢ్ : రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు మండలంలోని తమ్మడపల్లి(ఐ)ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల 4వ తరగతి విద్యార్థి రడపాక రాయల్ భీమ్ ఎంపిక య్యాడు. జిల్లా కేంద్రంలో జరిగిన పోటీల్లో అండర్–8 విభాగంలో ఉత్తమ ప్రతిభ చూపి ప్రథమ స్థానంలో నిలిచాడు. ఈ నెల 7న గచ్చిబౌలిలో జరిగే పోటీల్లో రాయల్ భీమ్ పాల్గొననున్నట్లు హెచ్ఎం రామ్ మోహన్ తెలిపారు. ఈ మేరకు బాలుడిని అభినందించారు.

చిన్నపెండ్యాల పాఠశాల విద్యార్థిని..

గడ్డమీది మీచెల్లి

చిల్పూరు : జిల్లా కేంద్రంలో నిర్వహించిన పోటీల్లో చిన్నపెండ్యాల పాఠశాలకు చెందిన గడ్డమిది మీచెల్లి(8) 50 మీటర్లు, 300 మీటర్ల అథ్లెటిక్ పోటీలో ప్రథమ స్థానంలో నిలిచి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ మేరకు విద్యార్థినిని ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యుదాఘాతంతో కాడెద్దు మృతి

దేవరుప్పుల, జూలై 4 : కడవెండి గ్రామంలో మారసాని శ్రీనివాస్‌కు చెందిన కాడెద్దు గురువారం కరెంట్ షాక్‌కు గురై మృతి చెందింది. శ్రీనివాస్ వ్యవసాయ క్షేత్రంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉండగా అతను తన పత్తి చేనులో గుంటుకలు కడుతున్నాడు. ఈ క్రమంలో ఎద్దు ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలోకి రాగానే ప్రమాదవశాత్తు స్టేవైర్‌కు తాకింది. షాక్‌తో కింద పడి అక్కడికక్కడే మృతిచెందింది. రెండు కాడెడ్లలో ఒకటి కోల్పోవడంతో బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని, ఎద్దు విలువ సుమారు రూ.లక్ష వరకు ఉంటుందని, తనకు న్యాయం చేయాలని కోరాడు.

సబ్ కాంట్రాక్టర్‌పై దాడి

తరిగొప్పుల, జూలై 4 : కల్వర్టు నిర్మిస్తున్న సబ్ కాంట్రాక్టర్‌పై కొందరు దాడి చేసి గాయపర్చిన ఘటన గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. హనుమకొండ హంటర్‌రోడ్‌కు చెందిన బొమ్మిశెట్టి రాజు మండలంలోని సోలీపురం, పోతారం గ్రామాల మధ్య మలుపుల వద్ద కల్వర్టుల పనులను సబ్ కాంటాక్టు తీసుకుని చేపడుతున్నాడు. ఈ క్రమంలో పక్కన వ్యవసాయ భూమికి చెందిన రైతులు యాదగిరి తన భూమికి నష్టం జరుగుతుందని పనులు అడ్డుకున్నాడు. దీంతో అతడికి నష్టపరిహారం ఇవ్వగా మళ్లీ కొన్ని డబ్బులు కావాలని బుధవారం డిమాండ్ చేశాడు. ఈ క్రమంలో కాంట్రాక్టర్‌కు రైతుకు మధ్య వాగ్వాదం జరిగింది. అయితే, రాజు తన కుటుంబంతో కారులో స్వగ్రామానికి వెళ్తున్న తరుణంలో రైతు యాదగిరితో పాటు అతడి కుమారులు మధు, సతీశ్ కారును అడ్డగించి కర్రలతో దాడి చేసి అద్దాలు పగుల గొట్టారు. కారులో ప్రయాణిస్తున్న రాజు భార్య, చిన్నారికి గాయాలయ్యాయి. దీనిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు రాజు వెల్లడించారు.

బాధిత కుటుంబానికి ఎల్ వోసీ అందజేత

నర్మెట, జూలై 4 : మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన గీత కార్మికుడు బైరి శ్రీధర్ బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతుండగా వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.2.30 ఎల్‌వోసీని కాంగ్రెస్ నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్ గురువారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పండ్ల బాల్‌నర్సయ్య, బైరగోని లక్ష్మయ్య, లింగాల సిద్దయ్య, బైరగోని సురేందర్, మెదుగుల చంద్రయ్య, గంగం ప్రభాకర్‌రెడ్డి, ఇర్రి చంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, సుదాకర్, మధుసూదన్‌రెడ్డి, బైరగోని స్వామి, చెక్కిళ్ల వెంకటేశ్వర్లు, రాములు, కనకరాజు, యాదగిరి, శ్రీహరి, రాజు, బాలకృష్ణ, శ్రావణ్‌రెడ్డి పాల్గొన్నారు.

'కలెక్టరేట్ ముట్టడిని విజయవతం చేయాలి'

చిల్పూరు, జూలై 4 : జిల్లాలో శుక్రవారం నిర్వహించనున్న కలెక్టరేట్ ముట్టడిని దివ్యాంగులు విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు దివ్యాంగులకు పింఛన్ పెంచి, అందజేస్తామని హామీ ఇచ్చి, ఇప్పటి వరకూ ఎలాంటి ప్రకటన చేయలేదని ఆరోపించారు. ఆంధ్రాలో అధికారంలోకి వచ్చిన కొత్త ప్రభుత్వం వెంటనే పింఛన్ పెంచిందని, కానీ, తెలంగాణలో కాంగ్రెస్ దివ్యాంగులను మోసం చేస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పింఛన్ పెంచాలని డిమాండ్ చేశారు.

కరపత్రం ఆవిష్కరిస్తున్న డీసీసీబీ ఏజీఎం రాజు

రైతుల ఆధార్‌ను నమోదు చేసుకోవాలి

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 4 : రుణ మాఫీ కోసం అర్హులైన రైతుల ఆధార్ కార్డులను సేకరించి, ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని డీసీసీ బ్యాంకు ఏజీఎం బోడ రాజు సిబ్బందికి సూచించారు. గురువారం డివిజన్ కేంద్రంలోని బ్యాంకును ఆయన సందర్శించారు. బ్యాంకులో డిపాజిట్లు, లోన్లపై రివ్యూ నిర్వహించారు. తెలంగాణ దశాబ్ది డిపాజిట్ పథకం గురించి వివరించారు. సంబంధిత కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం రుణ మాఫీపై సొసైటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ మహబూబ్‌బీ, సూపర్‌వైజర్ కృష్ణకాంత్, ఫైజున్నిసా బేగం, అజయ్, వెంకటరమణ, వెంకటేశ్, అక్కనపల్లి సాయి, పీఏసీఎస్ సీఈవో మగ్దుం అలీ, భాస్కర్ పాల్గొన్నారు.

వివేకానంద జయంతి

జఫర్‌గఢ్, జూలై 4 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వివేకానంద జయంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ప్రిన్సిపాల్ పోల్‌రాజ్, అధ్యాపకులు పాల్గొని వివవేకానందుడి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. అనంతరం పోల్ రాజ్ మాట్లాడుతూ వివేకానందుడి బోధనలు యువతకు ఆదర్శమన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతి పొందిన హెచ్ఎం, పీడీకి సన్మానం

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 4 : డివిజన్ కేంద్రంలోని బాలికల హైస్కూల్‌కు ఉద్యోగోన్నతిపై వచ్చిన హెచ్ఎం సంపత్, పీఈటీ నుంచి పీడీగా వచ్చిన చంద్రశేఖర్‌రెడ్డిని జాగృతి వెల్ఫేర్, శ్రీచక్ర వెల్ఫేర్, కుప్స్ సొసైటీ ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి రాజు ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. చంద్రశేఖర్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఉపాధ్యాయులు రవికుమార్, శ్రీకాంత్, పీఈటీ రమేశ్, ఎమ్మార్సీ సిబ్బంది గిరి, రమేశ్, లవన్ పాల్గొన్నారు.

సోమేశ్వరస్వామి మాస కల్యాణం

పాలకుర్తి, జూలై 4: మాస శివరాత్రి సందర్భంగా స్వయంభూ సోమేశ్వర లక్ష్మీనరసింహాస్వామి క్షీరగిరిక్షేత్రంలో గురువారం చండికా సమేత సోమేశ్వర లక్ష్మీనరసింహాస్వామి వారికి కల్యాణం నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య వైభవంగా జరిగిన కల్యాణోత్సవంలో భక్తులు పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో ఈవో భాగం లక్ష్మీప్రసన్న, అర్చకులు దేవగిరి లక్ష్మన్న, దేవగిరి సునీల్ పాల్గొన్నారు.

ఘనంగా ఎర్రబెల్లి జన్మదిన వేడుకలు

పాలకుర్తి, జూలై 4 : మచ్చలేని నాయకుడు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పస్నూరి నవీన్ అన్నారు. ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదిన వేడుకలను నవీన్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, అన్నదానం చేపట్టారు. అనంతరం నవీన్ మాట్లాడుతూ పాలకుర్తిని అభివృద్ధి చేసి, చరిత్రలో నిలిచిపోయిన నాయకుడు ఎర్రబెల్లి అని కోకొనియాడారు. కార్యక్రమంలో నాయకులు చిలుకమారి నాగేశ్వర్, పాము శ్రీనివాస్, వీరమనేని సోమేశ్వర్‌రావు, మూల వెంకటేశ్వర్ గౌడ్, ఎల్లయ్య, శ్రీను, నారాయణ పాల్గొన్నారు

పాలకుర్తి: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నవీన్

దేవరుప్పలలో..

దేవరుప్పుల : మండలకేంద్రంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. దేవరుప్పుల చౌరస్తాలో పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, బస్వ మల్లేశ్ కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు చింత రవి, ఏల సుందర్, హనుమంతు, కోతి ప్రవీన్, సోమనర్సయ్య, భిక్షపతి, వెంకన్న, జేరిపోతుల సాయిలు, యాకన్న, కిష్టయ్య, తిరుమలేశ్, మధు, రత్నాకర్‌రెడ్డి, శంకర్, మాచర్ల బాబు పాల్గొన్నారు.

కొడకండ్లలో..

కొడకండ్ల : బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందే రామోజీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీహెచ్‌సీలో పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. టీఎస్ఈజీఎస్ సభ్యుడు అందె యాకయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పేరం రాము, మాజీ ఎంపీపీ ధరవత్ జ్యోతి, జడ్పీటీసీ కేలోతు సత్తెమ్మ, దీకొండ వెంకటేశ్వర్ రావు, జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్, మేటి సోమరాములు, బాకీ ప్రేమ్‌కుమార్, మసురం వెంకటనారాయణ, కృష్ణమూర్తి, దేశగాని సతీశ్, మంగ్యానాయక్, సంపత్‌రావు, రాజ్‌కుమార్, మహేశ్, సతీశ్, సందీప్, హరీశ్, సోమన్న పాల్గొన్నారు.

దేవరుప్పుల : కేక్ కట్ చేస్తున్న నాయకులు

కొడకండ్ల : వేడుకలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

విద్యా సంస్థల బంద్ విజయవంతం

స్టేషన్ ఘన్‌పూర్/రఘునాథపల్లి/జఫర్‌గఢ్, జూలై 4 : నీట్, నెట్ పరీక్షల ప్రశ్న పత్రాల లీకేజీ దోషులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ గురువారం విద్యార్థి సంఘాలు ఇచ్చిన బంద్ విజయవంతమైంది. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యూఐ నాయకులు బంద్‌కు పిలుపు నివ్వగా స్టేషన్ ఘన్‌పూర్‌లో అన్ని విద్యా సంస్థలు బంద్ పాటించాయి. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ జానీ బాబా, శ్రీకాంత్, జావీద్, నీల మహేశ్, అఖిల్, మహ్మద్ రియాజ్, రాము, పల్లు, అవినాష్, సిరి, బన్ని, చరణ్, అరవింద్, నాగులు పాల్గొన్నారు. అలాగే, రఘునాథపల్లిలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పొదల లవకుమార్ ఆధ్వర్యంలో విద్యాసంస్థలను బంద్ చేయించి, ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు అనిల్ రమేశ్, మహేశ్, రాజు, సాంబరాజు పాల్గొన్నారు. జఫర్‌గఢ్ మండలంలో బంద్ పాటించిన విద్యాసంస్థల బాధ్యులకు ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల కమిటీ బాధ్యులు అర్జున్, శ్రీకాంత్, చరణ్, చంటి పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ప్రత్యేక అధికారులు

పాలకుర్తి/స్టేషన్ ఘన్‌పూర్/లింగాలఘనపురం, జూలై 4 : మండల పరిషత్ పాలకవర్గం పదవీ కాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ఇందులో భాగంగా గురువారం పాలకుర్తి మండల ప్రత్యేక అధికారిగా డీఆర్‌డీవో మొగులప్ప మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయన వెంట ఎంపీడీవో రాములు ఉన్నారు. అలాగే, స్టేషన్ ఘన్‌పూర్ మండల ప్రత్యేకాధికారిగా జిల్లా చీఫ్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. ఆయనకు ఎంపీడీవో ఉమాదేవి, ఎంపీవో సుధీర్‌కుమార్, ఏపీవో ప్రేమయ్య, ఏపీఎం కుమారస్వామి, సీనియర్ అసిస్టెంట్ రమేశ్, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, లింగాలఘనపురం మండల స్పెషలాఫీర్‌గా జిల్లా ఉద్యానశాఖ అధికారి కేఆర్ లత బాధ్యతలు చేపట్టారు. ఆమె వెంట ఎంపీడీవో జలేందర్‌రెడ్డి, ఎంపీవో మల్లికార్జున్ ఉన్నారు.

వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న జడ్పీటీసీ సభ్యులు

జడ్పీ పాలకవర్గానికి ఘనంగా వీడ్కోలు

జనగామ, జూలై 4(నమస్తే తెలంగాణ) : జనగామ జిల్లా పరిషత్ పాలకవర్గానికి గురువారం ఘనంగా వీడ్కోలు పలికారు. కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేశ్ కుమ